AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

Cir.No.05/2022/SP/TS Date: 15-02-2022

జిల్లా అధ్యక్షులు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ఆత్మీయ సాయిరాం!

**15-02-2022 నాడు అఖిల భారత అధ్యక్షులు శ్రీ నిమేష్ పాండ్యగారి వాట్సాప్ సందేశ సారాంశము:**

కోవిడ్ స్థితిగతులు భారత దేశంలో సాధారణ స్థాయికి వస్తున్నాయి కాబట్టి, ప్రతి రాష్ట్రంలో అన్ని రకముల సాధారణ కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు ప్రభుత్వములు అనుమతి ఇవ్వడం గమనిస్తున్నాం. అనేక రాష్ట్రాలలో విద్యాసంస్థలు, సినిమా హాల్స్, షాపింగ్ మాల్స్ ప్రారంభించారు. చాలా కొన్ని రాష్ట్రాలలో మాత్రమే కొన్ని ఆంక్షలు కొనసాగుతున్నాయి.

పరిస్థితులు మెరుగు పడిన దృష్ట్యా ఈ ఫిబ్రవరి నెలాంతము నుండి శ్రీ సత్యసాయి సేవా సంస్థల పరంగా అన్ని కార్యక్రమములు పునరుద్ధరించాలని కోరుతున్నాను. గత రెండు సంవత్సరములుగా అనివార్య పరిస్థితుల్లో చాలా వరకు కార్యక్రమాలు నిర్వహించ లేకపోయాం. అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ, కార్యక్రమాలను అన్నింటినీ వేగవంతం చేయాల్సిన సమయం వచ్చింది. ముఖ్యంగా భజనలు, మెడికల్ సేవలు, గ్రామ సేవలు, నారాయణ సేవలు అన్ని రకముల కార్యక్రమాలు ప్రారంభించాలి, వేగవంతం చేయాలి కూడా.

సాయిరాం.

ధన్యవాదములు,

సదా సాయి సేవలో,

నిమేష్ పాండ్య,

అఖిల భారత అధ్యక్షులు, SSSSO, India.

గమనిక: అఖిల భారత అధ్యక్షులు శ్రీ నిమేష్ పాండ్య గారు పైన సూచించిన విధముగా మనము ఫిబ్రవరి చివరి వారము నుండి అన్ని జిల్లాలలో / అన్ని సమితీలు మరియు భజనమండలీలలో అన్ని విభాగముల అనగా ఆధ్యాత్మిక, సేవ, విద్యా విభాగముల యొక్క కార్యక్రమములు అన్ని జాగ్రత్తలతో నిర్వహించుకోవడమే కాకుండా వేగవంతము కూడా చేయవలెనని మనవి.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

పి.వెంకట్రావ్